జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం 15 నవంబర్ 2026 పేజీలు:09



పేద విద్యార్థిని వైద్య విద్యకు గోలి శ్రీనివాస్ రెడ్డి భరోసా

ఎంబీబీఎస్ విద్యార్థిని సౌమ్యకు రూ.25 వేల ఆర్థిక సాయం

కల్వకుర్తి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):

తర్నికల్ గ్రామానికి చెందిన వాటం శ్రీశైలం కుమార్తె సౌమ్య మంచి మార్కులతో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆమెకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు.

మిగతా 2 లో

తెలంగాణలో గిగ్ వర్కర్ ,పాలసీ అమలు గిగ్ వర్కర్ల సామాజిక భద్రత కు సంబంధించిన తుది నిబంధనలు జారీ చేసిన ప్రభుత్వం

- హైదరాబాద్ హైటెక్స్ వద్ద జయభేరి మైదానంలో ఏర్పాటుచేసిన సమావేశంలో గిగ్ వర్కర్ ల తో సమావేశం లో పాల్గొన్న రాహుల్ గాంధీ

- గిగ్ వర్కర్ల కోసం 'గిగ్ స్టాప్' ప్రారంభించిన రాహుల్ గాంధీ- రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులతో కలిసి

భారత్ సమ్మిట్ లో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్

- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గిగ్ వర్కర్ కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమక్షంలో హైదరాబాదులో గిగ్ వర్కర్ల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దిగ్ వర్కర్ పాలసీ కు సంబంధించిన జీవోను శనివారం అధికారికంగా విడుదల చేయడం జరిగింది.

మిగతా 2 లో





మహబూబ్‌నగర్‌కు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్

- ఘన స్వాగతం పలికిన కలెక్టర్

ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి. జానకి

మహబూబ్‌నగర్, నవంబర్ 14

(ప్రజా జ్యోతి బ్యూరో):

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ శనివారం మహబూబ్‌నగర్ పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధికారులు మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

మిగతా 2 లో

సోమశిల విషాదానికి 33 ఏళ్లు..

తొమ్మిది మంది పోలీసు అమరవీరులకు ఘన నివాళి



- పరదేశి నాయుడు త్యాగం చిరస్మరణీయం..

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వీరుల సేవలు మరువలేనివి: ఎస్పీ దరావత్ జానకి

మహబూబ్‌నగర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అన్నారు. 1993 నవంబర్ 14న జరిగిన సోమశిల దుర్ఘటనకు 33 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అప్పటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ పరదేశి నాయుడు, ఐపీఎస్‌తో పాటు తొమ్మిది మంది పోలీసు అమర వీరులకు శనివారం ఘనంగా నివాళులర్పించారు.

మిగతా 2 లో



తెలంగాణలో గిగ్ వర్కర్ ,పాలసీ అమలు గిగ్ వర్కర్ల సామాజిక భద్రత కు సంబంధించిన తుది నిబంధనలు జారీ చేసిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ కినిన్న రాత్రి 1.30 గంటలకు శంషాబాద్ విమానాశ్రయంలో సంపత్ కుమార్ ఘన స్వాగతం పలకడం జరిగింది అదేవిధంగాగిగ్ వర్కర్ల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా 'గిగ్ స్టాప్' పేరుతో విశ్రాంతి, రిఫ్రెష్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అలాగే విధి నిర్వహణలో భాగంగా ఎక్కువ సమయం రోడ్లపై గడిపే డెలివరీ ఎగ్జిక్యూటివ్‌లు, ఇతర గిగ్ వర్కర్లకు సురక్షితమైన, సౌకర్యవంతమైన విశ్రాంతి వసతులు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

(గిగ్ స్టాప్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు:)

– విశాలమైన, సౌకర్యవంతమైన కూర్చునే ప్రదేశం.– ఉచిత వై-ఫై సదుపాయం.– మొబైల్ ఫోన్ల ఛార్జింగ్ పాయింట్లు.– పురుషులు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు.– బంక్ బెడ్స్‌తో ప్రత్యేక విశ్రాంతి గదులు.– వాహనాల పార్కింగ్ సదుపాయం.– ప్రధాన రహదారికి సమీపంలో సులభమైన రాకపోకల సౌకర్యం.

(రాష్ట్రవ్యాప్తంగా 5 గిగ్ స్టాప్‌లు ఏర్పాటు:)

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఐదు గిగ్ స్టాప్‌లను ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేయాలని



లక్ష్యంగా పెట్టుకుంది. అదేవిధంగా ఏ కంపెనీ లేదా యాప్ కోసం పనిచేస్తున్నారనే సంబంధం లేకుండా స్విగ్గీ, జొమాటో, ఇతర డెలివరీ సంస్థల సిబ్బందితో పాటు ప్లాట్‌ఫామ్ ఆధారిత కార్మికులందరికీ ఈ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఉన్నారు అలాగే గిగ్ వర్కర్లు విధుల మధ్య కొంతసేపు విశ్రాంతి తీసుకోవడానికి, తమ ఫోన్లను ఛార్జ్ చేసుకోవడానికి, తిరిగి విధుల్లోకి ఉత్సాహంగా వెళ్లడానికి ఈ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. అదేవిధంగా తెలం



గాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వర్కర్లను గుర్తిస్తామని వారికి ప్రత్యేక చట్టం తీసుకువస్తామని నాడు కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ చేపట్టిన జోడయాత్రలో భాగంగా చెప్పడం జరిగింది చెప్పినట్టుగానే శనివారం గిగ్ వర్కర్ల కొరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలసీని తీసుకురావడం జరిగింది. తెలిపారు.

సోమశిల విషాదానికి 33 ఏళ్లు.. తొమ్మిది మంది పోలీసు అమరవీరులకు ఘన నివాళి

మొదటిపేజీ తరువాయి

మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరదేశి నాయుడు సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్మారక కార్యక్రమంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

మావోయిస్టుల మందుపాతర పేలుడు.. తొమ్మిది మంది వీరమరణం!

1993 నవంబర్ 14న సోమశిల ప్రాంతంలో విధులు ముగించుకుని తిరిగి వస్తున్న పోలీసు బృందంపై మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో అప్పటి జిల్లా ఎస్పీ పరదేశి నాయుడు సహా తొమ్మిది మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్ర పోలీసు చరిత్రలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిన సంఘటనగా నిలిచిపోయింది.

సోమశిల దుర్ఘటనలో అమరులైన తొమ్మిది మంది వీరులు:

1. పరదేశి నాయుడు -- ఐపీఎస్2. కిషోర్ కుమార్ -- ఎస్ఐ3. శివ ప్రసాద్ -- ఎస్ఐ4. రంగారెడ్డి -- హెడ్ కానిస్టేబుల్5. ఎన్. ప్రసాద్ -- కానిస్టేబుల్6. సుభాన్ -- కానిస్టేబుల్7. జహాబ్ ఇక్బాల్ -- కానిస్టేబుల్8. జయరాములు -- కానిస్టేబుల్9. షేక్ హైదర్ -- కానిస్టేబుల్ ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ.. అమర పోలీసుల త్యాగాలు, వారు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠ నేటితరం పోలీసు సిబ్బందికి ఆదర్శమని పేర్కొన్నారు. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో విధులు నిర్వర్తించాలని, ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, ఆర్ఐలు నగేష్, కృష్ణయ్య, అశోక్ కుమార్, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థిని వైద్య విద్యకు గోలి శ్రీనివాస్ రెడ్డి భరోసా

మొదటిపేజీ తరువాయి

స్టడీ మెటీరియల్ కొనుగోలుకు ఈ మొత్తాన్ని అందించడంతో పాటు, రానున్న నాలుగేళ్ల పాటు చదువుకు అవసరమైన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సింగం విజయ్ గౌడ్ మాట్లాడుతూ ఉన్నత చదువులకు, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి తమ పంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సురేష్ గౌడ్, రుక్మోద్దీన్, వీరాస్వామి, భాను చందర్, మాణిక్యం, పరమేష్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌కు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్

మొదటిపేజీ తరువాయి

అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాన్ని జస్టిస్ పుల్లా కార్తీక్ స్వీకరించారు.అంతకుముందు ఆయన ప్రసిద్ధ మన్యంకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం అక్కడి నుంచి గద్వాల జిల్లాకు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో న్యాయశాఖ, పోలీసు శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.





హైకోర్టు న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా అధికారులు

- జిల్లా కోర్టు సముదాయాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన హైకోర్టు జడ్జి.

ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్ పర్యటించారు. ఉదయం ఎర్రవల్లి మండలం పదో బెటాలియన్ అతిథి గృహం వద్ద న్యాయమూర్తికి జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి, ఇతర అధికారులు మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అతిథి గృహం వద్ద కాసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం న్యాయమూర్తి గద్వాల మండలం, పూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్మించనున్న జిల్లా కోర్టు సముదాయాల నూతన భవన నిర్మాణాల స్థలమును పరిశీలించారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తికి భవన నిర్మాణం పనుల గురించి అధికారులు వివరించారు. ఈ పర్యటనలో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ నిష్కా పాత్రుడు, ఆర్డీవో శ్రీనివాసరావు డిఎస్పి మొగిలయ్య, బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ ఆదినారాయణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





జాగ్రత్తలు పాటిస్తే మాధమేహం అదుపులో ఉంటుంది

- లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ

- చిన్న పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలి

- డాక్టర్.రమేష్ చంద్ర

నాగర్ కర్నూల్ : నవంబర్ 14 (ప్రజా జ్యోతి)



ప్రపంచ మధుమేహ దినోత్సవం మరియు బాలల దినోత్సవం శనివారం లయన్స్ క్లబ్ మరియు జిల్లా ఆరోగ్యశాఖ ఎన్.సి.డి టీం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో ఉచిత డయభేటీస్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లయన్ రాధాకృష్ణ మాట్లాడుతూ,మధుమేహం ఒకసారి వస్తే జీవితాంతం ఉంటుందని,ముందే గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే దానిని పూర్తిగా అదుపులో ఉంచుకో వచ్చన్నారు.తరచుగా దాహం వేయడం,మూత్రం ఎక్కువగా రావడం,అకారణంగా బరువు తగ్గడం, ఎప్పుడూ అలసటగా,నీరసంగా ఉండడం,గాయాలుత్వరగా మానకపోవడం,కళ్ళు మసకగా కనిపించడం డయాభేటీస్ లక్షణాలని,శరీరంలో ఇటువంటి మార్పులు వస్తే వెంటనే షుగర్ పరీక్ష చేయించుకోవాలని అన్నారు.సుమారు 80 మందికి ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మినరసింహ గౌడ్,హెల్త్ అసిస్టెంట్ మల్లేష్ తో కలసి పరీక్షలు నిర్వహించారు.అనంతరం కరాటే శిక్షణకు వచ్చిన చిన్నారులతో బాలల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరైన డాక్టర్. రమేష్ చంద్ర మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండే చక్కని వ్యాయామం,జంక్ ఫుడ్ కి దూరంగా ఉండడం,టీవి కి,మొబైల్ ఫోన్లకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండడం తో పాటు క్రమశిక్షణతో కూడిన జీవన్ విధానం అంటే తీపి పధార్థాలు తక్కువగా తినడం,కూల్ డ్రింక్స్ కి దూరంగా ఉండడం,కూరగాయలు,ఆకుకూరలు ఎక్కువ తినడం మద్యం,ధూమపానం మానేసి ఒత్తిడి తగ్గించుకొని తగినంత నిద్ర పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు దొడ్ల రాజవర్ధన్ రెడ్డి,తెప్ప శ్రీను,మాజీ అధ్యక్షులు లక్ష్మి నరసింహ గౌడ్,దొడ్ల ఈశ్వర్ రెడ్డి,రాంచంద్రా రెడ్డి,రామ కృష్ణా రెడ్డి,రాగి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుడి కుమార్తెకు అరుదైన ఘనత..

మెడిసిన్ సీటు సాధించిన అమూల్యకు కౌన్సిలర్ నాగులు యాదవ్ అభినందనలు.

ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

చిన్ననాటి స్నేహానికి ఆప్యాయతను జోడిస్తూ మిత్రుడి కుమార్తె విద్యారంగంలో సాధించిన విజయాన్ని చూసి గద్వాల మూడవ వార్డు కౌన్సిలర్ నాగులు యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు.తన చిన్ననాటి మిత్రుడు కే.రాముడు కుమార్తె కే.అమూల్య మెడిసిన్‌లో సీటు సాధించి వైద్య విద్యకు ఎంపిక కావడంతో ఆమెను ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాగులు యాదవ్ మాట్లాడుతూ అమూల్య సాధించిన విజయం ఆమె కృషి,పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు.వైద్య విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పేదలు,నిరుపేదలకు అండగా నిలుస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించే ఉత్తమ వైద్యురాలిగా పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చిన్ననాటి మిత్రుడి కుమార్తె ఇంతటి ఘనత సాధించడం తనకు వ్యక్తిగతంగా ఎంతో సంతోషాన్ని కలిగించిందని నాగులు యాదవ్ పేర్కొన్నారు.



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా అయిజ మండలం, ఉండవెల్లి మండలం, రాజోలి మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మొత్తం 228 మంది లబ్ధిదారులకు ? 2,28,26,448/- (రూ. 2 కోట్ల 28 లక్షల 26వేల 448 రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు. అదేవిధంగాపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచే ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం

నవంబర్ 19న మండల కేంద్రంలో ఘనంగా విగ్రహావిష్కరణ

కరపత్రాలు విడుదల చేసిన మాజీ కల్వకుర్తి దళ కమాండర్ ఎతం కృష్ణయ్య యాదవ్

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:

మండల కేంద్రంలో నవంబర్ 19న నిర్వహించనున్న ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ కల్వకుర్తి దళ కమాండర్ ఎతం కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ గద్దర్ అన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.గద్దర్ అన్న తన ఆటపాటలతో, విప్లవ గీతాలతో ప్రజల్లో చైతన్యం నింపారని, పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల సమస్యలను తన పాటల ద్వారా సమాజానికి తెలియజేశారని కొనియాడారు. ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తూ ప్రజల పక్షాన నిలిచిన మహానీయుడు గద్దర్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. నవంబర్ 19న జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాజకీయ పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, యువకులు, విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, గద్దర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



నేడుఅయిజ పట్టణంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం -- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన ప్రతినిధి)

బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్, గద్వాల రోడ్డు నందు నేడు నవంబర్ 2026, ఆదివారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. అదేవిధంగా ఈ శిబిరం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. అదేవిధంగా క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించినట్లయితే చికిత్స ద్వారా నయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం.

(క్యాన్సర్ స్క్రీనింగ్ ఎందుకు ముఖ్యం?)

? క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు.
? సకాలంలో చికిత్స పొందే అవకాశం ఉంటుంది.
? జీవిత నాణ్యత మెరుగుపడుతుంది.
? ముందస్తు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

(ఎవరు ఈ శిబిరానికి హాజరుకావాలి?)

- 30 ఏళ్లు పైబడిన మహిళలు.
- పొగాకు లేదా మద్యం వినియోగించే వారు.
- కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు.
- శరీరంలో అసాధారణమైన లక్షణాలు ఉన్నవారు.

(శిబిరం నిర్వహణ వివరాలు:)

తేదీ: 15 నవంబర్ 2026, ఆదివారం సమయం: ఉదయం 09:00 నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు. స్థలం: గవర్నమెంట్ హాస్పిటల్, అయిజ మున్సిపాలిటీ కేంద్రం, గద్వాల రోడ్డు. ఉంటుంది వారు అన్నారు.

మా భూములు ముంచొద్దు.. మా నీళ్లు దోచుకోవద్దు!

- డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు రైతాంగానికి అన్యాయం చేయొద్దు

- ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నల్లగొండ రైతులకు నీరందించాలి

- ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):

డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు రైతుల భూములను ముంచొద్దని, వారి సాగు, తాగునీటి హక్కులను హరించొద్దని ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాలమూరు రైతాంగానికి న్యాయం జరిగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో కల్వకుర్తి జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమావేశానికి రాజేందర్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ రాఘవాచారి, ముంపు గ్రామాల జేఏసీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు ప్రాంతానికి సమీపంలో కృష్ణానది సుమారు 300 కిలోమీటర్లు ప్రవహిస్తున్నప్పటికీ, గత 80 ఏళ్లుగా ఈ ప్రాంత రైతాంగం సాగు, తాగునీటి కోసం అల్లాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నీటి కోసం ఎన్నో కష్టాలు పడుతున్న పాలమూరు రైతుల పొట్టగొట్టేలా డిండి ప్రాజెక్టు చేపట్టడం అన్యాయమన్నారు. తక్షణమే డిండి ప్రాజెక్టును రద్దు చేసి, పాలమూరు రైతాంగ ప్రయోజనాలను కాపాడాలని కోరారు.జేఏసీ కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ.. దశాబ్దాలు గడుస్తున్నా, పార్టీలు, ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం బతుకులు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలమూరు జిల్లాను కరువు, వలసల జిల్లాగా మార్చి నీటి పంపిణీలో తీవ్ర అన్యాయం చేశారని, స్వరాష్ట్రంలోనూ అదే పరిస్థితి కొనసాగడం బాధాకరమన్నారు. నల్లగొండ జిల్లా రాజకీయ నాయకుల ఆధిపత్య ధోరణితో డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు నీటి హక్కులకు గండికొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.పాలమూరు రైతుల పక్షాన నిలబడేందుకు రాజకీయ పార్టీలు ముందుకు రాని పరిస్థితుల్లో జేఏసీ ఆధ్వర్యంలో వేలాది మంది రైతులతో ఎర్రటి ఎండలో ధర్మ సత్యాగ్రహ దీక్ష, రైతుల మహా పాదయాత్ర, రైతాంగ మహాధర్నా నిర్వహించి ప్రభుత్వాన్ని కదిలించగలిగామని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలను సైతం రైతుల సమస్యపై ఏకతాటిపైకి తీసుకురావడంలో జేఏసీ విజయం సాధించిందన్నారు.జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలంటే నల్లగొండ జిల్లా రైతాంగానికి బస్వాపూర్ రిజర్వాయర్, నాగార్జునసాగర్, శ్రీశైలం, గుర్రంపోడు, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించి మునుగోడు, దేవరకొండ ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను తీర్చాలని సూచించారు. ఒక జిల్లా రైతులకు న్యాయం చేసే పేరుతో మరో జిల్లా రైతులకు అన్యాయం చేయడం సరికాదన్నారు. తమ ఉద్యమంలో నీతి, నిజాయితీ, ధర్మం ఉన్నాయని, ప్రభుత్వం తప్పకుండా పాలమూరు రైతాంగానికి న్యాయం చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ముంపు గ్రామాలైన ఎర్రవెల్లి, ఉల్పర, ఇర్వీన్ గ్రామాలకు చెందిన రైతులు పర్వతాలు గౌడ్, ప్రకాష్, పెద్దయ్య గౌడ్, రాజు, అర్జున్ రెడ్డి, భూపేష్ చారి, అల్లాజీ యాదవ్, ఉల్పర రమేష్, గోవర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రోడ్లపై మృత్యుపాశం

- అతివేగం అజాగ్రత్త నిబంధనల ఉల్లంఘన అమాయకుల ప్రాణాలకు ముప్పు

- ప్రమాదం జరిగిన తొలి నిమిషాలే కీలకం

- ప్రమాదం జరిగిన తొలి నిమిషాలే కీలకం.. బాధితులకు ప్రాణదాతగా 108 అత్యవసర సేవలు

- ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరగాలి- ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్







కల్వకుర్తి నవంబర్ 14 (కల్వకుర్తి):

రోడ్డుపై చేసే చిన్నపాటి నిర్లక్ష్యం.. ఒక కుటుంబంలో తీరని విషాదాన్ని నింపుతోంది. అతివేగం, అజాగ్రత్త, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటూ విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు, ఎన్నో ఆశలు, కలలు ఛిద్రమవుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జువీ=× +నూ 108 అత్యవసర వైద్య సేవలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రీన్ హెల్త్108 సేవలు సంతోషాన్ని ఇస్తుందని ఎట్టి పరిస్థితులో ప్రతి ఒక్కరు ఈ సర్వీస్ సేవలను వినియోగం చేసుకోవాలన్నారు.

ఒక్క ప్రమాదం కుటుంబమంతా కుదేల!రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడితే అతని ఆరోగ్యం, జీవనోపాధి, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుంది. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న వ్యక్తి ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత.

ప్రమాదాలకు ప్రధాన కారణాలివే!

నిపుణుల అభిప్రాయం ప్రకారం రోడ్డు ప్రమాదాలకు ప్రధానంగా డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనే కారణ మవుతున్నాయి.అతివేగంగా వాహనాలు నడపడం.మద్యం సేవించి డ్రైవింగ్ చేయడండ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం.కార్లలో సీట్‌బెల్ట్ పెట్టుకోకపోవడం.రాంగ్ రూట్‌లో ప్రయాణించడం.ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేయడం.రహదారులపై హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం.ఈ కారణాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు.

ప్రమాదం జరిగిన తొలి నిమిషాలే ప్రాణరక్షణకు కీలకం!

రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడికి అందించే అత్యవసర వైద్య సహాయం ఎంతో కీలకం. ప్రమాదం జరిగిన తర్వాత తొలి నిమిషాల్లో బాధితుడికి సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో జువీ=× +నూ 108 అత్యవసర అంబులెన్స్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

108కు కాల్ చేయండి: ప్రమాద స్థలం, బాధితుల సంఖ్య, గాయాల తీవ్రతను స్పష్టంగా తెలియజేయాలి.బాధితుడిని అనవసరంగా కదిలించవద్దు: తల, మెడ, వెన్నెముకకు గాయాలైన అనుమానం ఉంటే మరింత జాగ్రత్త అవసరం.రక్తస్రావాన్ని నియంత్రించండి: శుభ్రమైన గుడ్డ లేదా గాజ్‌తో గాయంపై నేరుగా ఒత్తిడి కల్పించాలి.శ్వాస, స్పృహను గమనించండి: అంబులెన్స్ సిబ్బంది వచ్చే వరకు బాధితుడి పరిస్థితిని పరిశీలించాలి.అంబులెన్స్‌కు దారి ఇవ్వండి: అత్యవసర వాహనం సంఘటనా స్థలానికి త్వరగా చేరుకునేలా సహకరించాలి.వైద్య సిబ్బందికి సహకరించండి: సంఘటనా స్థలంలో గుమిగూడకుండా అత్యవసర సేవలకు ఆటంకం కలిగించకూడదు.

గుడ్ సమారిటన్ చట్టం.. సహాయం చేసేవారికి అండ!

రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసేందుకు ముందుకొచ్చే వారికి భారత ప్రభుత్వం గుడ్ సమారిటన్ మార్గదర్శకాల ద్వారా చట్టపరమైన రక్షణ కల్పించింది. ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే వారిని అనవసరంగా వేధించకూడదు. పోలీసు విచారణ పేరుతో సహాయం చేసిన వారిని ఇబ్బందులకు గురిచేయకుండా చట్టపరమైన రక్షణలు ఉన్నాయి. కాబట్టి ప్రమాద బాధితులకు సాయం చేసేందుకు ఎవరూ వెనుకడుగు వేయకూడదు.

జువీ=× +నూ 108 విజ్ఞప్తి

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత. వాహనం నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రించుకోవాలి. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు. ట్రాఫిక్ నిబంధనలను గౌరవించాలి.

గుర్తుంచుకోండి.. మీ ప్రాణం మీ కుటుంబానికి అమూల్యం!

హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ కవచం.సీట్‌బెల్ట్ మీ కుటుంబానికి భరోసా.అతివేగం మీ జీవితానికి ప్రమాదం.ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం చేయడం ప్రాణదానం.అత్యవసర పరిస్థితుల్లో 108కు కాల్ చేయండి.మీ నిర్లక్ష్యం మీ కుటుంబానికి శాపం కావొద్దు.. మీ అప్రమత్తత మరో కుటుంబానికి ప్రాణదానం కావాలి!ప్రతి ప్రాణం అమూల్యం.. సురక్షిత ప్రయాణమే మన లక్ష్యం!

విద్యుత్ ఏబీ స్విచ్ లో మంటలు.... గ్రామానికి పొంచి ఉన్న ప్రమాదం!

అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం!

- సంవత్సరాలు గడిచిన రైతుల సమస్యలు తీర్చరా?

- అన్న దాత లకు అడుగడుగునా కరెంటు కష్టాలే!!!

మహమ్మదాబాద్ నవంబర్ (ప్రజా జ్యోతి)

మహమ్మదాబాద్ మండలం లోని పలు గ్రామాల్లో ఏబీ స్విచ్ వద్ద ఆన్ -ఆఫ్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటుంన్నారు.శుక్రవారం నాడు మండల పరిధి లోని నంచర్ల గ్రామం లో చౌదర్పల్లి రోడ్డు సమీపంలో ఉన్న విద్యుత్ ఏ బి స్విచ్ వద్ద ఆన్ -ఆఫ్ సమస్య కారణం గా మంటలు చెలరేగడం తో గ్రామస్థుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. దగ్గర్లోనే 100 కే వి ట్రాన్స్ ఫార్మర్ ఉండటం తో చుట్టు పక్క ల ప్రజలు భయఆందోళనలకు గురయ్యారు. ఈ సమస్య కారణం గా చుట్టుపక్కల ఇళ్ల లోని టీవీ లు, ఫ్రిడ్జ్ లు, ఫ్యాన్ లు, లైట్లకు స్పార్కింగ్ వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతం లో ఇదే తరహా సమస్య లు తలెత్తి ఇళ్ల ల్లో ఉన్న టివి లు ఫ్యాన్ లు కాలిపోయినా విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం జరిగిన సంఘటన పై సదరు అధికారికి లైన్ మెన్ కు పంపించాలని కోరగా తనకు సంబంధం లేదని మీరే లైన్ మెన్ కు ఫోన్ చెయ్యాలని నిర్లక్ష్యం గా సమాధానం చెప్పినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రైతుల కు అండగా నిలవాల్సిన విద్యుత్ సిబ్బంది ఇలా నిర్లక్ష్యం గా వ్యవహరించడం, ఒకరి మీద ఒకరు బుకాయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు?ఈ విషయాన్ని ఏ ఈ కి ఫోన్ లో చెప్పడం తో లైన్ మెన్ ను పంపిస్తానని చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. అప్పటికే గ్రామ పంచాయతీ సిబ్బంది అక్కడికి చేరుకొని ప్రమాదం జరగకుండా మరమ్మత్తు చేసినట్లు సమాచారం.విద్యుత్



సిబ్బంది చేయాల్సిన పని గ్రామ పంచాయతి సిబ్బంది చేయడం ఏంటని సర్వత్రా విమర్శలు వెలువెత్తు తున్నాయి. ఇలాంటి సమస్యలు గతం లో పలు గ్రామాల్లో జరుగుతున్నా విద్యుత్ అధికారులు, సిబ్బంది



నిర్లక్ష్య ధోరణి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. దీనికి కారకులు ఉద్యుత్ సిబ్బంది కాదా? రైతులకు నష్టం జరిగితే చూస్తూ ఊరుకుంటారా? ప్రమాదం జరిగిన తర్వాత స్పందిస్తారా? అని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మండలం లోని అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

దేశానికి నెహ్రూ చేసిన సేవలు ఎనలేనివి

- స్వాతంత్ర్య పోరాటం నుంచి ఆధునిక భారత నిర్మాణం వరకు ఆయన పాత్ర చిరస్మరణీయం:

- డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి బ్యూరో):

భారత తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ కొనియాడారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి సంజీవ్ ముదిరాజ్‌తో పాటు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో జవహర్‌లాల్ నెహ్రూ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన దూరదృష్టితో అనేక సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశ్రామిక, శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశాభివృద్ధికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమానత్వం, జాతీయ సమైక్యత వంటి విలువలకు నెహ్రూ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన ఆశయాలు నేటికీ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో ముందుండాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మాజీ ఎంపీ వితల్ రావు జయంతిని కూడా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, డీసీసీ ఉపాధ్యక్షుడు బెక్కరి మధుసూదన్ రెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ సీజే



బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు రాములు యాదవ్, సాయిబాబా, ఎం.ఏ. కలీం, నాయకులు అజ్మత్ అలీ, అవేజ్, ఫక్రు, గులాం జహీర్, తాహేర్, నర్సింహారెడ్డి, అక్బర్, గంగిరెడ్డి, అబ్రార్ హుస్సేన్, చందు యాదవ్, తిరుపతి నాయక్, రాంచంద్రయ్య, అలీం, హకీమ్, మజర్ ఖాన్, నసీరుద్దీన్, నర్సింహ, జగదీష్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

ఆదివారం 15 నవంబర్ 2026

ఆర్టీఐ దరఖాస్తులంటే అధికారులకు లెక్కలేదా?


- నెల రోజులైనా సమాచారం ఇవ్వని అధికారులు..

దరఖాస్తునే తిరిగి పంపిన కలెక్టర్ కార్యాలయం!

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి.. నిర్లక్ష్య అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఆర్టీఐ చట్టంపై అధికారులకు అవగాహన కల్పించాలి

సామాజిక కార్యకర్త హెచ్.శాంతన్న



ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన సామాజిక ఆర్ టీ ఐ కార్యకర్త శాంతన్న ప్రజలకు ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం--2005 అమలులోనే అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని సామాజిక ఆర్టీఐ కార్యకర్త హెచ్.శాంతన్న ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ధనంతో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి ఖర్చుల వివరాలు అడిగితే సమాధానం ఇవ్వకుండా దరఖాస్తునే తిరిగి పంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సింగిల్ విండో కార్యాలయం, మండల పరిధిలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలకు సంబంధించి 2021 నుంచి 2026 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, రైతుల అభివృద్ధి, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన కోసం చేసిన ఖర్చుల పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతూ అక్టోబర్ 13న జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రిజిస్టర్ పోస్టు ద్వారా ఆర్టీఐ దరఖాస్తు పంపించారు.రెండు విభాగాలకు సంబంధించి మొత్తం 24 అంశాలతో 13 పేజీల దరఖాస్తు సమర్పించారు. ప్రతి సంవత్సరం వచ్చిన బడ్జెట్, ఖర్చుల వివరాలు, చేపట్టిన పనుల ప్రదేశాల ఫొటోలు, బిల్లులు, రసీదులు, ఎంబీ బుక్స్, మిగిలిన నిధుల వివరాలను అందించాలని కోరారు.

పంపిన దరఖాస్తునే తిరిగి పంపిన వైనం!

సమాచారం అందించాల్సిన జిల్లా కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ నుంచి తాను పంపిన దరఖాస్తులోని అంశాలనే తిరిగి తనకు పంపించారని శాంతన్న తెలిపారు. ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి సమాచారం అందించాల్సింది పోయి, దరఖాస్తునే తిరిగి పంపడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.

మా కార్యాలయానికి ఆర్టీఐ వర్తించదు?

మానవపాడు మండల సింగిల్ విండో సహకార సంఘం సీఈఓ శ్రీనివాసరెడ్డిని ఫోన్‌లో సంప్రదించి దరఖాస్తు వివరాలు అడగగా, డీసీఓ కార్యాలయం నుంచి వాట్సాప్‌లో దరఖాస్తు ఫారం పంపించారని, తమ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం వర్తించదని జిల్లా సూపరింటెండెంట్ డీసీఓ మన్నేశ్వరి తెలిపినట్లు ఆయన వివరించారు. అసలు పీఏసీఎస్ కార్యాలయానికి ఆర్టీఐ చట్టం వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు.

ఫోన్ చేసినా సమాధానం ఇవ్వని విద్యాశాఖ అధికారులు!

జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మిని సంప్రదించి తమ కార్యాలయానికి ఆర్టీఐ దరఖాస్తు వచ్చిందా? అని ప్రశ్నించగా, తాను సెలవులో ఉన్నానని సమాధానం ఇచ్చారని శాంతన్న తెలిపారు. కనీసం సంబంధిత ప్రజా సమాచార అధికారి (పీఐఓ) వివరాలు, ఫోన్ నంబర్ అడిగినా స్పందించకుండా ఫోన్ కట్ చేశారని ఆరోపించారు.అలాగే మానవపాడు మండల విద్యాధికారి శివప్రసాద్‌ను సంప్రదించి జిల్లా కలెక్టర్ కార్యాలయం లేదా డీఈఓ కార్యాలయం నుంచి ఆర్టీఐ దరఖాస్తు వచ్చిందా? అని అడగగా, కార్యాలయానికి వెళ్లి చూస్తానని చెప్పారని తెలిపారు. సంబంధిత కార్యాలయాల నుంచి ఇప్పటివరకు తనకు ఎలాంటి సమాచారం అందలేదని పేర్కొన్నారు.

నెల రోజులైనా జవాబుదారీతనం ఏది?

అక్టోబర్ 13న దరఖాస్తు చేసుకోగా నవంబర్ 13 నాటికి నెల రోజులు పూర్తయినా సమాచారం అందకపోవడంపై శాంతన్న తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ప్రకారం సాధారణంగా 30 రోజుల్లో సమాచారం అందించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. గడువులోగా సమాచారం ఇవ్వకపోతే మొదటి అప్పీల్ చేసుకునే హక్కు దరఖాస్తుదారుడికి ఉందని, ఈ నేపథ్యంలో మొదటి అప్పీల్‌కు వెళ్లనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ చట్టంపై అధికారులకు కనీస అవగాహన ఉందా? ప్రతి గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా? లేక చట్టాన్ని నీరుగారుస్తున్నారా? అని ప్రశ్నించారు.

కలెక్టర్ స్పందించాలి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి!

జిల్లా కలెక్టర్ వెంటనే ఈ వ్యవహారంపై విచారణ జరిపించి సంబంధిత శాఖల అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని హెచ్.శాంతన్న కోరారు. అదేవిధంగా ఆర్టీఐ దరఖాస్తులపై నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారుల వివరాలు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగాఅన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టం--2005పై ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించాలని, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలకు ఆర్టీఐపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే దరఖాస్తుదారులకు నిర్దిష్ట సమయంలో సమాచారం అందించేలా జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ నిధులు, అభివృద్ధి పనుల ఖర్చుల వివరాలు అడిగినప్పుడు పారదర్శకంగా సమాచారం అందిస్తే ఎలాంటి అనుమానాలకు తావుండదని, సమాచారం ఇవ్వకుండా జాప్యం చేయడం వల్ల ప్రజల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. అవినీతి జరిగిందని తాను నిర్ధారించడం లేదని, నిధుల వినియోగంపై పూర్తి సమాచారం అందించాలని మాత్రమే కోరుతున్నానని స్పష్టం చేశారు. అదేవిధంగానెల రోజుల గడువు పూర్తయినందున మొదటి అప్పీల్ దాఖలు చేయడంతో పాటు అవసరమైతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని సామాజిక కార్యకర్త, ఆర్టీఐ కార్యకర్త హెచ్.శాంతన్న తెలిపారు.

గూడెబల్లూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



కృష్ణా నవంబర్ 14 (ప్రజాజ్యోతి)

కృష్ణా మండల పరిధిలోని గూడెబల్లూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా చెరువుకట్ట రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడితో పాటు మొత్తం 20 మంది సభ్యులతో గ్రామ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అదేవిధంగా గూడెబల్లూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చందాపూర్ శివరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కృష్ణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజప్ప గౌడ మాలీ పాటిల్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , మండల ఉపాధ్యక్షులు వాకిటి నారాయణ , డీసీసీ సభ్యులు విజయ్ గౌడ్ ల సమక్షం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమక్షం లో కమిటీ ని ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు, కమిటీ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కాడ్రు తమ్మప్ప,కిట్టు, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నర్వమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ జన్మదిన వేడుకలు

నర్వ నవంబర్ 14 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లా నర్వ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యువ నాయకుడు బీసం చెన్నయ్య సాగర్ జన్మదిన వేడుకలను నర్వ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం రాత్రి ఘనంగా





జరుపుకున్నారు, ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తెచ్చిన కేకును చెన్నయ్య సాగర్ కోశారు, అనంతరం మీడియా మిత్రులు ఆయనను శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమాలలో ఆత్మకూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్ డి కృష్ణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప, గ్రామ పార్టీ అధ్యక్షులు సద్దల ఆంజనేయులు రెడ్డి. డిసిసిబి ప్రధాన కార్యదర్శి నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్,వీరేష్ గౌడ్ తల్లి మాణిక్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.. విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరివెంట,తిరుమలేష్,రఘు గౌడ్, మాలిక్, రంగస్వామి, తిమ్మప్ప, ఆంజనేయులు,శ్రీకాంత్, బిసన్న, నరసింహులు, అశోక్, మరియు నాయకులు తదితరులు ఉన్నారు.....



ఘనంగా ఎస్.టి.యు 80 వసంతాల వైభవోత్సవం

- పాఠశాలల పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి

నాగర్ కర్నూల్ : నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

ఘనంగా ఎస్‌టీయూ 80 వసంతాల వైభవోత్సవం
నాలుగు డీఏల బకాయిలతో పాటు అన్ని డీఏలతో కూడిన పీఆర్సీ సాధనకు కృషి, రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్

హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్



ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యారంగ అభివృద్ధికి ఎనిమిది దశాబ్దాలుగా విశేష సేవలందిస్తున్న స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టీయూ) క్రమశిక్షణ, జవాబుదారీతనం కలిగిన సంఘంగా గుర్తింపు పొందిందని శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. పాఠశాలల పరిరక్షణలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగిందని, ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేస్తూ విద్యారంగ అభివృద్ధికి ఎస్‌టీయూ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖజీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టీయూ) 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు అధ్యక్షతన నిర్వహించిన '80 వసంతాల వైభవోత్సవం' ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కూచికుళ్ల దామోదర్ రెడ్డి, ఎస్.టీ.యూ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్,రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సయ్యద్ సాబేర్ అలీ,జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్.టీ.యూ రాష్ట్ర అధ్యక్షులు సదా నందం గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం నిరంతరం పోరాడుతోందని, ఉపాధ్యాయుల నాలుగు పెండింగ్ డీఏ బకాయిలతో పాటు అన్ని డీఏలను కలుపుకొని పీఆర్సీ సాధించేదిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని,జనగణన ప్రక్రియ అనంతరం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలుచేపట్టేలా ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని,స్పెషల్ టెట్‌లో ఉపాధ్యాయులందరూ ఉత్తీర్ణత సాధించేలా అవసరమైన అవగాహన,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిడం జరిగిందని ఇంకా ఎవరైనా అర్హత సాధించాల్సి ఉంటే మాక్ టెస్టుల ద్వారా వారికి తగిన అవగాహన కల్పించి, ఉత్తీర్ణులయ్యేలా సహకారం అందిస్తున్నామన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరం వివిధ కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ,వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా పాఠశాలల బలోపేతానికి ఎస్.టీ.యూ కృషి చేస్తుందని,ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులు నిర్వహించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించి,వాటి అమలు కు ప్రయత్నిస్తామని,ఉపాధ్యాయులు,పెన్షనర్లునూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తోందనిప్రస్తుతం కేటాయించిన రూ.576 కోట్లలో రూ.251 కోట్ల మేర ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. జీవో 190 అమలు చేయాలని,జీవో నంబర్ 25లో అవసరమైన సవరణలు చేపట్టాలని, గురుకుల పా ఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 హెడ్ అమలు చేసి సీ.పీ.ఎస్ రద్దు అంశంపై అధ్యయన కమిటీ ఏర్పాటుచేయాలని,ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవచూపాలన్నారు.అనంతరం ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశా లల పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని,సమాజ నిర్మాణంలో వారి బాధ్యతను గుర్తించి మరింత జవాబుదారీతనంతో పనిచేయాలని, క్రమశిక్షణతో కూడిన ఎస్.టీ.యూ సంఘం ప్రభుత్వానికి పలు నిర్మాణాత్మక సూచనలు అందించడం అభినందనీయమని,కాళోజీ నారాయణరావు,ప్రొఫెసర్ జయశంకర్,వి.పి.రాఘవాచారి వంటి ప్రముఖులు ఈసంఘంలో పనిచేయడం సంఘ చరిత్రకు గర్వ కారణమని,రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల మద్దతు ఎంతోకీలకమని అన్నారు.అనంతరం ఎస్‌టీయూ 80 సంవత్సరాల ప్రస్థానం,ఉపాధ్యాయ ఉద్యమంలో సంఘం పోషించిన పాత్ర,భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించి సంఘ అభివృద్ధికి కృషి చేసిన నాయకుల,కార్యకర్తల సేవలను గుర్తుచేసుకున్నారు.కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి మధుసూధన్ రెడ్డి,రాష్ట్ర విశ్రాంత ఉపాధ్యాయులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు

ఆలంపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ జనార్దన్ రెడ్డి స్వగృహంలోమరియు గద్వాల పట్టణంలోని 3వ వార్డులో రాఘవేంద్ర నాయుడు స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని,కొబ్బరికాయ కొట్టి, స్వామివారి ఆశీస్సులను పొందారు.ఈ కార్యక్రమంలో తిరుమలేష్,గంగాధర్, మాలిక్, రాము, వెంకటేశ్, హరికృష్ణ, వీరేష్, ఆంజనేయులు, రవి, పరశు రాముడు,మరియు నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....





ఈ నెల 16న,కలెక్టరేట్‌లో పిల్లల ప్రత్యేక ప్రజావాణి

- బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ : నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొ ని ఈ నెల 16న,(సోమవారం)నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో పిల్లల కోసం ప్రత్యేకంగా "బాలల ప్రజావాణి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శనివారం ఒ ప్రకటనలో తెలిపారు. బాలల హక్కులపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు,చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు బాధ్యతా యుతంగా కృషి చేయాలనే ఉద్దేశంతోనే ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా అభివృద్ధి,శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించ నున్నామని,ఈ ప్రత్యేక ప్రజావాణి ద్వారా పిల్లలు తమకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వినతిపత్రాలు సమర్పించవచ్చని,ముఖ్యంగా బాలల రక్షణ, ప్రాథమిక సౌకర్యాలు,సంక్షేమ పథకాల అమలు,ప్రభుత్వ పథకాల ద్వారా అందాల్సిన ప్రయోజనాలు తదితర అంశాలపై సమ స్యలను తెలియజేయవచ్చని అన్నారు.బాలలహక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,పిల్లలకు సురక్షితమైన,ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని క ల్పించేందుకు ప్రభుత్వశాఖలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ



భాగస్వాములు కావాలని,పిల్లలు నిర్భయంగా తమ సమస్యలను అధికారులకు తెలియజేసేందుకు ఈ ప్రత్యేక వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని పిల్లలు,వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాలల హక్కులకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కోరారు.

సోమశిల దుర్ఘటనకు నేటితో 33 ఏళ్ళు పూర్తి

- అమరుల త్యాగాలను మరువలేనివి

- జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు





నాగర్ కర్నూల్ : నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

నక్సల్స్ పెట్టిన మందుపాతర పేలి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ పరదేశినాయుడుతో సహా 8 మంది మృతి చెంది 33 సంవత్సరాలు పూర్తి ఐన సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు వారి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ఎస్పీ కార్యాలయంలో పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరదేశి నాయుడు 1987 బ్యాచ్ ఐ.పీ.ఎస్ అధికారిగా సెలెక్ట్ అయి 09.11.1993 న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీగా వచ్చారని,అ సమయంలో పీపుల్స్ వార్ గ్రూపు ప్రాబల్యం ఎక్కువగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉండేదని,పరదేశి నాయుడు పీపుల్స్ వార్ చేస్తున్న అరాచకాలను అరికట్టడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని అట్టి విషయాన్ని గమనించిన పీపుల్స్ వార్ గ్రూప్ సభ్యులు జిల్లా ఎస్పీపై ఎలాగైనా కక్ష తీర్చుకోవాలని ప్రయత్నించారని,ఆ సమయంలో సోమశిల లోని ఫారెస్ట్ అతిధిగృహాన్ని మావోయిస్టులు పేల్చి వేశారన్న సమాచారం అందుకున్న జిల్లాఎస్పీ తన సిబ్బందితో 14.11.1993 న, సోమశిల వెళ్లారన్న సమాచారం అందుకున్న మావోయిస్టులు ఆయన తిరుగు ప్రయాణంలో ప్రయాణిస్తున్న బస్సు శుద్ధగట్టు మలుపు వద్దకు రాగానే ముందే అమర్చుకు న్న మందు పాత్రను పేల్చగా ఈ దుర్ఘటనలో ఎస్పీ తో పాటు మిగిలిన 8 మంది సిబ్బంది అక్కడికక్క డే వీరమరణం పొందారని ఈ దుర్ఘటన రాష్ట్ర పోలీస్ చరిత్రలో విషాద ఘట్టంగా మిగిలిందన్నారు.ఎస్పీ పరదేశి నాయుడు త్యాగాలను స్మరించుకుంటూ నేటితరం పోలీసులు ఆయన ఆశయాలు,ఆదేశాలు తప్పకుండా పాటించాలని, ఆత్మస్థైర్యం కోల్పోకుండా పోలీసులు ధైర్య సాహసాలు ప్రదర్శించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జగన్, రాఘవరావు,స్పెషల్ బ్రాంచ్ ఎస్సై బిజ్జ. శ్రీనివాసులు, ఆర్.ఎస్. ఐలు శివాజీ,గౌస్ పాషా,ప్రశాంత్, కళ్యాణ్,రాంరెడ్డి,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.